క్లుప్తంగా

సీసీ రోడ్డు పనుల పరిశీలన



రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీల్లో సీవరేజ్ పైపులైన్ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులతో మాట్లాడానని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ దీపక్, నందు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సత్యనారాయణ

గౌతంనగర్: సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని మాజీ సైనికుడు పితాని సత్యనారాయణ అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం మిర్జాల్‌గూడ రాజానగర్ కాలనీలోని ఆయన నివాసంలో పేద మహిళలకు నిత్యావసర వస్తువులతోపాటు పప్పు ధాన్యాలు పంపిణీ చేశారు.

అవసరమైన చోట హెచ్‌డీపీ పైప్‌లైన్‌లు



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పాత మంచినీటి సిమెంట్ పైపుల స్థానంలో కొత్తగా హెచ్‌డీపీ పైప్‌లైన్లను ఏర్పాటు చేయిస్తున్నామని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. శనివారం నాచారం అన్నపూర్ణ కాలనీలో నూతనంగా చేపడుతున్న హెచ్‌డీపీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారంలో చాలా వరకు పాతపైప్‌లైన్లను తొలగించి నూతనంగా పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

చెరువు దుర్వాసనను అరికట్టాలి



ఆందోళన చేస్తున్న వాకర్స్ సంఘం సభ్యులు

రామంతాపూర్: పలు కాలనీల, బస్తీల మధ్యలో ఉన్న చిన్న చెరువు నుండి వచ్చే దుర్వాసనను అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతూ శనివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెరువు ప్రాంగణంలో ఆందోళన చేశారు. వాకర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న చెరువులో వ్యర్థాలు వేయడం వల్ల గత కొంత కాలంగా భయంకరమైన దుర్వాసన వెదజల్లుతోందని, ఈ దుర్వాసన వల్ల చిన్న చెరువు పరిసర ప్రాంతాలలో గల పలు బస్తీల్లో, కాలనీలో గల ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాఘవేంద్ర, నందకిషోర్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికను పరిశీలించిన కమిషనర్



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న కమిషనర్ వాణిరెడ్డి

బోడుప్పల్: వీరారెడ్డినగర్ కాలనీలో ఉన్న బీసీ, ఎస్టీ శ్మశాన వాటికను శనివారం బోడుప్పల్ కమిషనర్ వాణిరెడ్డి సందర్శించారు. శ్మశాన వాటిక స్థితిగతులను కార్పొరేటర్ పొద్దుటూరు శోభారాణిని అడిగి తెలుసుకున్నారు. శ్మశాన వాటికలో ఎలాంటి మౌలిక సౌకర్యాలు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు.

బలం.. బలగం ప్రజలే: ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

కాప్రా: స్వరాష్ట్ర కలను సిద్ధింపజేసి తొమ్మిదేళ్ల కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో దేశంలోనే ఆదర్శంగా నిలిచిన బీఆర్‌ఎస్ పార్టీ తిరిగి మూడోసారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం శనివారం కాప్రా డివిజన్ ఎర్రలలిత గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకమని, పార్టీకి తనకు బలం, బలగం ప్రజలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి పాల్గొన్నారు.

దశలవారీగా పరిష్కారం చూపుతా..



కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు

కుషాయిగూడ: డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారం చూపుతానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, అయ్యప్పకాలనీ, మధుసూదన్ రెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కాలనీల్లో నెలకొన్న సమస్యలపై శనివారం కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలపై అయా విభాగాల అధికారులతో మాట్లాడి పరిష్కారం లభించేలా చూస్తానన్నారు.

అల్వాల్‌లో ఆస్తిపన్ను వసూళ్లకు స్పందన

అల్వాల్: అల్వాల్ సర్కిల్‌లో ఈ సంవత్సరం ఆస్తి పన్ను సేకరణలో ఆశాజనక ఫలితాలు సాధించినట్లు అల్వాల్ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ అధికారి హేమలత తెలిపారు. శనివారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఆస్తిపన్ను వసూళ్లకు సంబంధించి రెవెన్యూ యంత్రాంగంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరానికి సంబంధించి ఉన్నతాధికారులు అల్వాల్ సర్కిల్‌కు రూ. 31 కోట్ల మేర లక్ష్యాన్ని నిర్దేశించగా అందుకుగాను రూ. 28. 26 కోట్ల మేర ఆస్తిపన్ను సేకరించామన్నారు. సర్కిల్‌లో మొత్తం 53 వేల ఇంటి యజమానులు ఉండగా అందులో దాదాపు 43 వేల మందికి పైగా తమతమ ఆస్తిపన్నును చెల్లించారన్నారు. సర్కిల్‌లో ఈ ఏడాదికి సంబంధించి మొత్తం రూ. 28.26 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లయిందని ఆమె వెల్లడించారు. గత సంవత్సరంరూ. 23 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైందన్నారు. కాగా ఈ ఏడాది రూ. 5 కోట్లకు పైబడి అదనంగా ఆస్తిపన్ను ద్వారా ఆదాయం సమకూరిందని ఆమె తెలిపారు. అధికశాతం రెసిడెన్షియల్ జోన్‌గా ఉండటం, అందులో మాజీ సైనికోద్యోగులకు ఆస్తిపన్ను మినహాయింపు ఉందని అయినప్పటికీ ఈ ఫలితాలు సాధించడం పట్ల ఆమె రెవెన్యూ విభాగం యంత్రాంగం విధుల నిర్వహణపై హర్షం వ్యక్తం చేశారు. సర్కిల్ రెవెన్యూ విభాగం సమిష్టి కృషి, సమైక్యంగా, ప్రణాళికాయుతమైన విధానాలతో ఈ మేరకు ఆస్తిపన్ను రూపంలో ఆదాయం సమకూరిందని తెలిపారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

కుషాయిగూడ: సామాజిక సేవాభావనతో వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని నోమా సమీపంలో సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవికుమార్ పాల్గొన్నారు.

వయో వృద్ధులు ప్రపంచ సంపద : సీపీ చౌహాన్



మాట్లాడుతున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

ఉప్పల్: వయోవృద్ధులు పిల్లలకు ప్రపంచ జ్ఞానాన్ని ప్రసాదించే వారధులని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేఅని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. శనివారం ఉప్పల్ మేకల భారతి గార్డెన్‌లో నిర్వహించిన 'సీనియర్ సిటిజన్స్, తల్లిదండ్రుల సంరక్షణ 2007 చట్టంపై'నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వృద్ధులను ఇబ్బంది పెడితే చర్యలుతీసుకుంటామన్నారు. సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు నర్సింహా రావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు తమ హక్కులను పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జస్టిస్ చంద్ర కుమార్, సంఘం కార్యదర్శి ఆర్ . నర్సయ్య పాల్గొన్నారు.

ప్రయోగాలతోనే విద్యార్థుల్లో మేధాశక్తి



సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

మల్లాపూర్: ప్రయోగాలతోనే విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తి, ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఇందిరా మెమోరియల్ హైస్కూల్ కరెస్పాండెంట్ రాజ్‌గోపాల్ అన్నారు. శనివారం మల్లాపూర్ అశోక్‌నగర్‌లోని ఇందిరా హైస్కూల్‌లో 'సైన్స్ ఎక్స్‌పో 2023' కార్యక్రమాన్ని కరెస్పాండెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థులోని సృజనాత్మక శక్తిని వెలికితీయడంలో సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు.కార్యక్రమంలోపాఠశాల వ్యవస్థపకులు రాజ్ కుమారి పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే



సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ రవీంద్రనగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు.

బస్తీ దవాఖానా ఏర్పాటుచేయాలి

హబ్సిగూడ: ఓల్డ్ రామంతాపూర్ భరత్‌నగర్ కమ్యూనిటీహాలులో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు శనివారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సంబంధిత అధికారులకు తెలియచేశారు. సంఘం గౌరవ సలహాదారులు ముత్యాల నర్సింహా, చిన్న నర్సింహా, జంగయ్య, ఆనంద్, లక్ష్మణ్, హర్షవర్ధన్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, రవీందర్, లింగం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సందడి చేసిన డిగ్రీ విద్యార్థులు



ఉప్పల్ : ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫీస్ట్ 2023 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూట్యూబ్ ఫేమ్ రాముల్ల రమేష్, బుల్లితెర నటి దివిజ హాజరయ్యారు. అనంతరం వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం ఉంటే ఎందులోనైనా రాణించగలరని గుర్తు చేశారు. ప్రిన్సిపల్ బ్రదర్ విన్సంట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జయంతి రెడ్డి పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ రవీంద్రనగర్‌లోని కెప్టెన్ వీరా రాజారెడ్డి పార్కు కమిటీకి ట్రై కలర్ ఆస్పత్రి యజమానులు చందన్‌జా, రంజాన్‌జాలు 100 కుర్చీలను కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆమె హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పార్కుల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పార్కుకు కుర్చీలు అందచేసిన వారికి ఆమె అభినందించారు.

కేంద్రం నిర్లక్ష్యంతోనే కారిడార్ పనులు ఆలస్యం



రామంతాపూర్: కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఉప్పల్ నుండి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ కారిడార్ పనులు ఆలస్యం అవుతున్నాయని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బత్తిని ప్రశాంత్‌గౌడ్ అన్నారు. శనివారం ఉప్పల్ చౌరస్తాలో కారిడార్ పనులు ఆలస్యానికి నిరసనగా బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే.. ఎస్‌ఆర్‌డీపీ పథకం కింద వేగంగా రాష్ట్ర ప్రభుత్వం 35 ప్రాజెక్టులు పూర్తి చేసిందని, కేంద్ర ప్రభుత్వం కనీసం రెండు ప్రాజెక్టులు నిర్మించలేకపోతోందన్నారు. ఎలివేటెడ్ కారిడార్ పనులను మొదలుపెట్ట ఐదు సంవత్సరాలు నడుస్తున్నా ఇప్పటివరకు 40 శాతం పనులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందన్నారు.

ఆస్తిపన్ను వసూళ్లలో కాప్రా రెండో స్థానం

కాప్రా: ఆస్తి పన్ను వసూళ్లలో జీహెచ్‌ఎంసీలోనే కాప్రా సర్కిల్ రెండో స్థానంలో నిలిచింది. గతేడాది గ్రేటర్‌లో మొదటి స్థానంలో నిలవగా ఈ ఏడాది కాస్త వెనుకబడటంతో ఆస్థానాన్ని ఎల్బీనగర్ దక్కించుకుంది. 2022–23 ఏడాది కాప్రా సర్కిల్‌లో ఆస్తిపన్ను వసూలు రూ. 52 కోట్లు టార్గెట్ నిర్దేశించుకున్నారు. ఈ టార్గెన్ అధిగమించి రూ. 1.24 కోట్ల అధిక వసూళ్లతో మొత్తం రూ. 53.24 కోట్లు కాప్రా సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను వసూలు చేశారు. మార్చి 30న ఒక్కరోజే రూ. 2.37 కోట్లు వసూలు కావడం గమనార్హం.

142 మున్సిపాలిటీలలో పీర్జాదిగూడ టాప్

మేడిపల్లి : 2022–23 ఆర్థిక సంవత్సం పన్ను వసూళ్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. మొత్తం 14.47లక్షలు (92.65శాతం) పన్నులు రాబట్టి రాష్ట్రంలోనే 13 మున్సిపల్ కార్పొరేషన్లలో అగ్ర స్థానంలో నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. 142 మున్సిపాలిటీలతో పోలిస్తే పీర్జాదిగూడ 10వ స్థానంలో నిలిచిందన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్కాజిగిరి: పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, నిధులను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ తమిళనాడు మహిళామోర్చా కార్యదర్శి మహేశ్వరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రవాసిగా శనివారం మల్కాజిగిరి బాలికల పాఠశాలను కార్పొరేటర్ నాయకులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలుతీరు తెలుసుకున్నారు.

ప్రశ్నించినందుకే సీబీఐ, ఈడీ దాడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గట్టిగా ప్రశ్నిస్తే బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులపై ఈడి, సీబీఐ దాడులు చేస్తున్నారని ఎమ్మెల్సీ, మల్కాజిగిరి ఇంచార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరిలోని లక్ష్మీసాయి గార్డెన్స్‌లో మల్కాజిగిరి నియోజకవర్గం టీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్సీ, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాలలో హైదరాబాద్ నగరంలో ఏఒక్క మత ఘర్షణ జరుగలేదన్నారు. అయితే బీజేపీ ఇపుడు మత ఘర్షణలు చేయడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కార్పొరేటర్లు మేకల సునీతయాదవ్, ప్రేంకుమార్, మీనా ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

కాప్రా: ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి శనివారం కాప్రా డివిజన్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మాధవపురి కాలనీలో రూ. 1.05 కోట్ల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ శంకర్, ఈఈ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు



బోడుప్పల్: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని విద్యా జ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు.